# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మహబూబ్‌నగర్
## నారాయణపేట

ఆదివారం 22 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 22, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు PAGES : 12


- ఎక్కడ చూసినా మ్యానిఫెస్టోపైనే చర్చ
- మళ్లీ కేసీఆర్ సర్కారే రావాలని ఆకాంక్ష

సెంటర్ స్ప్రెడ్‌లో..

కేంద్రం బండ భారంపై మహిళల కన్నెర్ర






### రూ.400కే గ్యాస్ సిలిండర్..



పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలతో విలవిలలాడుతున్న సామాన్యులకు సీఎం కేసీఆర్ ఊరటనిచ్చే మ్యానిఫెస్టో ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు తగ్గినా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూనే ఉన్నది. ప్రజల మాటలు పెడచెవిన పెడుతూ అడ్డగోలుగా ధరలు ఆకాశాన్నంటేలా చేశాయి. చాలా మంది తెలంగాణలో కట్టెల పొయ్యి పెట్టుకోవాల్సిన దుస్థితి వచ్చేలా చేసింది. ఇప్పుడు సీఎం కేసీఆర్ అర్హులైన లబ్ధిదారులకు రూ.400 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామనడం ఎంతో సంతోషంగా ఉన్నది. ముఖ్యమంత్రి మాట ఇస్తే తప్పరు. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని దేవుడిని కోరుకుంటున్నాం.

**- సావిత్రి, గృహిణి, ఉడిత్యాల గ్రామం, బాలానగర్ మండలం**

# సిలిండర్ ₹400లే..

- మ్యానిఫెస్టోలో సీఎం ప్రకటన
- గృహిణులకు బీఆర్ఎస్ అద్భుత వరం
- మళ్లీ అధికారంలోకి రాగానే అమలు
- ఒక్కో సిలిండర్‌పై రూ.600పైనే భారం
- ఉమ్మడి జిల్లాలో 15 లక్షల కుటుంబాలకు ప్రయోజనం



– మహబూబ్‌నగర్, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. పేదలు, సామాన్యులబాధలు తెలిసిన సీఎం కేసీఆర్ అద్భుత పథకానికిరూపకల్పనచేశారు. పేదలపై మోదీ సర్కారు సిలిండర్ బండభారం మోపితే.. గులాబీ పార్టీ బాస్ మాత్రం తక్కువ ధరకే గ్యాస్ అందించాలని నిర్ణయించారు. త్వరలో హ్యాట్రిక్ విజయం అనంతరం ప్రభుత్వం ఏర్పాటయ్యాక వంట గ్యాస్ ధరను భారీగా తగ్గిస్తామని ప్రకటించారు. కేంద్రం పెంచే ధరలతో సంబంధం లేకుండా రూ.400కేఅం దజేస్తామని వెల్లడించారు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 15 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నది. ఒక్కో సిలిండర్‌పై ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం రూ.600పైగానే భారం తగ్గే అవకాశం ఉన్నది. పేదలు, ముఖ్యంగా మహిళలు కేసీఆర్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా మ్యానిఫెస్టోపైనే చర్చ కొనసాగుతున్నది. పేదలకు లబ్ధి చేకూర్చేలా పథకాలు అందించడంలో బీఆర్ఎస్‌కు ఇంకెవరూ సాటిరారని ప్రశంసలు గుప్పిస్తున్నారు. మళ్లీ సీఎంగా కేసీఆరే రావాలని ముక్తకంఠంతో ప్రకటిస్తున్నారు. మోదీ సర్కారు ధరల మోతతో 30 శాతం కుటుంబాలు మళ్లీ కట్టెలపొయ్యి వెలిగిస్తుండగా.. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో వీరందరికీ లబ్ధి చేకూరి గ్యాస్ పొయ్యి వాడనున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## బీసీలపై బీజేపీ కుట్ర

- కేంద్రం మంత్రిత్వ శాఖను ఎందుకు ఏర్పాటు చేయలేదు?
- మూడుసీట్లు కూడా గెలవని వారిని సీఎం చేస్తామనడం హాస్యాస్పదం
- దమ్ముంటే చట్టసభలో రిజర్వేషన్ కల్పించాలి
- 'కమలం'ను బీసీలు నమ్మరు
- ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

8

## ప్రభుత్వ పథకాలను వివరించాలి

- బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు
- ప్రతి ఒక్కరూ గెలుపునకు పనిచేయాలి
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం

8



ఎమ్మెల్యే చిట్టెంకు పూలతో స్వాగతం పలుకుతున్న నేతలు



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## భారీ మెజార్టీని అందించాలి

- అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు
- సీఎం కేసీఆర్ హయాంలో ప్రగతి
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి
- గులాబీ తీర్థం పుచ్చుకున్న 50 మంది ప్రతిపక్ష పార్టీల నేతలు

8

## కాంగ్రెస్‌లో పూటకో సీఎం అభ్యర్థి

- కర్ణాటకలో 'ఆరు గ్యారెంటీలు' అమలు కావడం లేదెందుకు..?
- నిరంతరం అభివృద్ధికి పాటు పడుతున్న బీఆర్ఎస్‌కు ఓటేయాలి
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- పేట మండలంలో విస్తృత ప్రచారం

8



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టోను వివరించాలి
- పగటికలలు కంటున్న కాంగ్రెస్, బీజేపీ
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- వివిధ మండలాల నాయకులతో విస్తృత స్థాయి సమావేశం

8